రాజధాని సమస్యకై శాసనసభ్యులు భిన్నాభిప్రాయాలు కలిగివున్నారు. వారిని ఎన్నుకొన్నప్పుడు ప్రజలు వారి అర్హతలు గమనించే ఎన్నుకున్నారు. కనుక శాసనసభ్యులు తమ తమ నియోజకవర్గ ప్రజల అభిప్రాయముల కనుగుణముగ తమ విచక్షణాజ్ఞానాన్ని వుపయోగించి రాజధాని సమస్యపై ఓటు చేయాలి. ఇది కాలాముఖ్యమైనది. క్రమశిక్షణ పార్టీ సిద్ధాంతం అనేపేరుతో శాసనసభ్యుల స్వేచ్ఛను అరికట్టడం జాగరకత ప్రపంచంలో తగదు. అన్నివిషయాలు తెర్కించివేసిన్నట్టు వారి యిష్టానుసారం పోటు చేయనివ్వడం ప్రజాస్వామ్యమవుతుంది. పార్టీ ఆదేశం యివ్వడం ధర్మకాదు. నాయకులు పరిక ప్రవర్తిస్తే, పక్షులు తమకు అనుకూలంగా వుండకపోవుటని ఎందుకు భయపడటం? కనుక ముఖ్య రాజకీయ పక్షాలు తమ తమ పక్షులకు స్వేచ్ఛ యివ్వవలసినదిగా కోరుతున్నాను. ఇలా చెప్తేనే ప్రజలు ఆయాపక్షాల సిద్ధాంతములను గౌరవించి ఎన్నికల్లో విజయం చేకూరుస్తారు.

విజయవాడలో రాజధాని స్థాపన

శాసనసభ్యుల సమావేశానికి వావిలాల గోపాలకృష్ణయ్యగారి తీర్మానం

మదరాసు, మే 30: "గుంటూరు, విజయవాడలలో ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధానిని ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వానికి ఈ పథవారు శిఫార్సు చేస్తున్నారు" అనివున్న ఒక తీర్మానమును జూన్ 1 తేదీన జరుగనున్న ఆంధ్ర శాసనసభ్యుల సమావేశం లో ప్రతిపాదించదలచినట్లు పథకు సమావేశపరస్తున్న అసెంబ్లీ స్పీకరుకు నోటీసు యిస్తూ శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు ఒకలేఖ వ్రాశారు.

ఇంకా ఈ క్రింది తీర్మానములను కూడా ప్రతిపాదించదలచారు.

(1) బళ్ళారి కన్నడ తాలూకాలను మైసూర్ రాజ్యంలో కలిపినట్లు హైదరాబాద్, మైసూర్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ లోని ఆంధ్రప్రాంతాలను కూడిన ఆంధ్ర రాష్ట్రమునకు కలుపవలసిందని ఇండియా ప్రభుత్వమును ఈ పథవారు కోరుతున్నారు.

(2) ఆంధ్రరాష్ట్ర నిర్మాణంతో పాటే మదరాసు హైకోర్టు నుండి ఆంధ్రప్రాంతాలను విడదీసి హైకోర్టును ఆంధ్రప్రాంతంలో ముఖ్యంగ అనంతపురంలో ఏర్పాటు చేయాలని ఇండియా ప్రభుత్వము కోరుతున్నారు.

(3) మదరాసు రాష్ట్రము నుండి ఆంధ్ర రాష్ట్ర విభజన కార్యక్రమాలు పూర్తి కర్య వెళ్ళించుటకు రాజకీయపక్ష నాయకులు అంటే కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టులు, తీర్మాన ప్రతిపాదనపై కలిసి ఒక ఉపసంఘమును నియమించవలసిందిగ ఇండియా ప్రభుత్వమును ఈ పథవారు కోరుతున్నారు.

(4) పథవారు శేల్పవలసిన విషయాలను రహస్యబాలెటుద్వారా శేల్పవలెను.

(5) రాష్ట్ర అభివృద్ధికొరకు రు 30 కోట్లు పథకం (మొత్తముగ రు 10 కోట్లు 10 సంవత్సరాలపాటు 10 కోట్లు) ఇవ్వించవలసిందిగ ఈ పథవారు ఇండియా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

(7) తిరుపతిలో రాయలసీమ విశ్వవిద్యాలయం ఏర్పాటుకొరకు అనంతపురం కేంద్రముగ రాయలసీమ ప్రాంతాలను ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు జోడించుటకువీలుగ ఆంధ్ర విశ్వవిద్యాలయ శాసనమును సవరించవలసిందిగ ఈ పథవారు మదరాసు ప్రభుత్వమును కోరుతున్నారు"

విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి విమర్శ

విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి డా॥ ప్రకాశంద్ర శేషపథిగారితో ప్రకటిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని సమస్య పోకర్యం, పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల సంరక్షణ, అన్ని అవకాశములు కల్గియున్న కర్నూలు పాలనావరణ సౌలభ్యం కల్గిన తావున పెట్టవలసినదిపోయి, పార్టీ రాజకీయాలకు, స్వార్థ ప్రయోజనాలకు నాయకత్వ స్థిరత్వమునకు ముడిపెట్టి రాజధానిని దేనికొరకయినా లేని రాయలసీమలో-(బహుశా కర్నూలులో) పెట్టుటకు ఆంధ్ర రాజకీయ పక్షనాయకులు ఒడంబడికపడచ్చి, ఆంధ్ర దేశాభ్యున్నతికి, ఆంధ్రప్రజల శ్రేయస్సునకు విరుద్ధముగా వ్యవహరించారు. ఆంధ్రప్రజలెల్లరూ దీనిని ఖండించి రాయలసీమలో రాజధాని నిర్ణయం ఆంధ్ర ప్రజాశ్రేయస్సునకు అరిష్టదాయకమని అందోళన చేయగోరుచున్నాను.

విజయవాడే రాజధాని

ఎ. పి. సి. సి. సభ్యుని విజ్ఞప్తి

విజయవాడ, మే 30: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘసభ్యుడు మూకల రామస్వామిగారు యీ ప్రకటన చేస్తున్నారు. జూన్ ఒకటవ తేదీన మదరాసులో జరుగనున్న శాసనసభ్యుల సమావేశంలో శాసనసభ్యులందరూ విశాల దృక్పథంతో వ్యవహరించి, ఆంధ్రజాతి శ్రేయస్సును దృష్టియందుంచుకొని రాజధానిని నిర్ణయించవలసియున్నది. ప్రస్తుతం కొందరు రాజధానిని మారుమూల ప్రదేశానికి తరలించుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారు. కాని వారి ప్రయత్నాలకూలంగా యావదాంధ్రజాతి శ్రేయస్సుకూ భంగకలుగుతుంది. కనుక యీ కోరికచేసిన విపరీతనిర్ణయాలకు మనమే కాక, ముందు తరాల తెలుగువిద్యార్థులుగూడా గురికాగా తప్పదు. కనుక శాసనసభ్యులందరూ జాగ్రత్తగా ఆలోచించుకుని, రాయలసీమకూ, తెలంగాణాకు, అందుబాటులోయుండి, రైల్వే, జల, విద్యుత్, కమాక, రేడియో కేంద్రములుకలిగి యావదాంధ్రావనికి దగిలి దూరమయిన విజయవాడలో రాజధాని నిర్ణయించి, రాయలసీమలో హైకోర్టు స్థాపించి తిరుపతిలో విశ్వకళా పరిషత్తును నియమించి, రాయలసీమ ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యత నిచ్చుమా తీర్మానించి, మహోజ్వలమైన భవిష్యత్తుకు కృషిచేయవలసినదిగా శాసనసభ్యులను కోరుతున్నాను.

కాంగ్రెస్ పి. యస్. పి. నాయకుల చర్చలు

(1 వ పేజీ తరువాయి)

పల్లి, చిత్తూరులో ఏ ప్రాంతంగాని కావలసినంత దన్నారట.

కాబ్రిప్రజ లందరి క్షేమం దృష్ట్యా రాజధాని నిర్ణయం కావాలని అది విజయవాడే అవుతే శ్రేయస్కరమని ఎం. ఆర్ అప్పారావు, పడింపల్లి వరసింహారావుగారలు వాదించారట.

అనంతపురం ప్రతిక్షేత్రి మరొకరు తెచ్చారట. కర్నూలులో ఉంటే సౌకర్యాలు కల్పించబడినవట. విశాఖపట్నంలో భవనాలు ఉన్నవన్నమాట నిజమేగాని శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమలోనే రాజధాని వుండాలని పండితరెడ్డి ప్రభృతులు తెలిపినట్లుల తెలుస్తోంది.

తిరుపతి అయితే కావలంటుందనీ రాయలసీమలో కలున్నచోటు పెట్టుకోవచ్చునీ లప్పన్నగారు సూచించారట.

8 Ko. లకు స్పీకరుతో చర్చలైపోయాక మళ్లీ 4 గం.లకు మళ్లురు నాయకులు సమావేశంకాగలరని తెలుస్తోంది. "మేము ఇవ్వబడు కొత్త పలసిందేమీలేదని" పండితరెడ్డిగారు అన్నారు. ఇవాళ 11 గంటలకు చెబుతామన్నారు, ఎందుకు చెప్పలేకున్నారు. అని అడగ్గా చెప్పడానికి వీలు లేదని పండితరెడ్డిగారు అన్నారు.

చర్చల్లోపాల్గొన్నవారు ఏమీ చెప్పరాదని శాసించారు. అందువల్ల మేమేమీ చెప్పలేకున్నామని ఒక పక్షమువారు అన్నారు.

తిరిగి సమావేశం ఏర్పాటు

"రాజధాని నామకరణం" చేయటానికి ఈ నాయంత్రం శ్రీయుతులు ప్రకాశం పంతులు, పండితరెడ్డి గారు లర్పన్నగారలు తిరిగి సమావేశమవుతారని తెలుస్తున్నది. అయితే నిశ్చయమైన యీపేరును రేపు ఉదయం 9 గంటల వరకు ప్రకటించరట శాసనసభ్యులకు గూడ ఉదయం శాసనసభ సమావేశానికి వెళ్లేముందు ఈ క్రియమాణ యిచ్చబడుతుందని తెలుస్తున్నది.

ఈతీర్మానాన్ని శ్రీకెన్నెటి విశ్వనాథంగారు ప్రతిపాదించాలని శ్రీకడికొట్టి రెడ్డిగారు బలపరుస్తారని ఈ ఉదయం సమావేశంలో నిర్ణయింపబడినట్టుల తెలుస్తున్నది. ఈతీర్మానాన్ని ప్రతిపాదించేవారలకు గూడ రాజధానిస్థలం పేరును ఈరాత్రి మాత్రమే తెలియజేస్తారట.

జమీనులకు నష్టపరిహారం

మదరాసు, మే 30: 1950 సెప్టెంబరు 7 వ తేదీన ప్రభుత్వంచే ప్రాథమికం చేసుకొనబడిన కొన్ని ఎస్టేట్లకు అడ్వాన్సు నష్టపరిహారంగా ప్రభుత్వం తిరుపన పెట్టెల్కొంటట్లైన రెక్కరు చిట్టూరు ఎస్టేట్లరద్దు ట్రిబ్యునలవద్ద కొన్ని మొత్తాలను జమకట్టారు. ఈ ఎస్టేట్ల పేర్లూ, జమ కట్టిన మొత్తాలు వగైరా సమాచారం 1958 ఏప్రిల్ 29 వ తేదీ ఫోర్టుసెయింటుజార్జి గెజెట్ 2 వ భాగంలో పి 544 వ పేజీలో ప్రకటించబడినది.

1948 నుంచాను ఎస్టేట్ల రద్దుచట్టం కింద ప్రకటించబడిన కొన్ని జమీనులకూ, మెఖాసా ఎస్టేట్లకు నష్ట పరిహారంగా ప్రభుత్వం తిరుపన పెట్టెల్కొంటట్లైన రెక్కరు విజయనగరం, చిత్తూరు, మధురై ఎస్టేట్లరద్దు ట్రిబ్యునల్సు వద్ద కొన్ని మొత్తాలను జమ కట్టారు. కొన్ని ఎస్టేట్ల విషయంలో బాకీ ఇంతకు ముందే జమ కట్టిన మొత్తాలను ఇప్పుడు ఉపసంహరించడం జరిగింది. ఈ ఎస్టేట్ల పేర్లూ, జమ కట్టిన లేదా ఉపసంహరించిన మొత్తాలూ, వగైరా సమాచారం 1958 ఏప్రిల్ 29 వ తేదీ ఫోర్టు సెయింట్ జార్జి గెజెటు 2 వ భాగంలోని 545-547 పేజీలలో ప్రకటించబడినది.

కుట్టినాడు అభివృద్ధి ప్రాజెక్టు

ఎలెప్పీ, మే 30: కుట్టినాడ్ అభివృద్ధిప్రాజెక్టును తనిఖీ చేయడానికి ప్లానింగ్ కమిషన్‌వారు డా॥ యస్. వి. రామమూర్తిగారిని నియమించారు.

రిజర్వాయరునుంచి నీళ్లు పొవడానికి తోట్టపల్లివద్ద వున్న మార్గాన్నిగూడా శ్రీ రామమూర్తిగారు చూస్తారు. ఇదిగూడా ప్రాజెక్టులో అంతర్భాగమే.

దేనికి ఆయన త్రివాండ్రమ్ తన్నిన కేరళంలో కారంతోకాలు పుంటూరు

'మిలాప్' కార్యాలయంపై పోలీసుదాడి

నిజాంప్రభుత్వానికి ఫోటోబ్లాకుల స్వాధీనం

హైదరాబాదు, మే 31: పోలీసులు శనివారం మిలాప్ (ఉర్దూ దినపత్రిక), బయోజిందగీ (ఉర్దూ వారపత్రిక) కార్యాలయాలపై దాడిచేసి లోపల అంతా పోదా చేశారు ఈ సోదా కి గంటలపాటు జరిగింది.

పత్రికాఫీసు ఉద్యోగులందరి హిందువులు లందరినీ తీసివేయవలసిందిగా నిజాంగారు జారీచేసినట్లు చెప్పబడే ఫర్మానా కనకు క్లాసుగా ఈ పత్రికలు రెండూ ఈ మధ్యకాలంలో ప్రకటించిన ఆ ఫర్మానా పలుల అత్యంగా కూటస్వభావి అని నిజాంగారి ఆర్థిక సలహాదారు కారా పోర్వాలగారు ఇటీవలనే పిల్లడించిన సంగతులు పాఠకులకు తెలిసిందే. (స్వ. వి.)

కొత్తపలస వద్ద బస్సు ప్రమాదం

కండక్టరు మరణం: 7 గురికి గాయాలు

విశాఖపట్నం, మే 31: ఈ వేళ వుదయం కృష్ణంగవరపుకోట వెళుతున్న ప్రయాణీకులబస్సు కొత్తపలస రైలు విడ్డికి 20 అడుగులదూరంలో రైలు కట్టమీద పోల్టాపడినందున బస్సుకండక్టరు మరణించాడు. ఏడుగురు ప్రయాణీకులకు తీవ్రంగాగాయాలు తగిలినవి. కొత్తపలస పమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

అరకువారీకి పనిమీద వెడుతున్న కలెక్టరు శ్రీ ఎస్. వెంకటేశన్ ఈ ప్రమాదం మొట్టమొదట చూచారు. పడిపోయిన బస్సును, గాయపడిన ప్రయాణీకులను చూడగానే కలెక్టరు అగ్నిప్రమాద నివారణ సహాయదళం వారి ప్రథమ చికిత్సదళంకొరకు విశాఖపట్టణం టెలిఫోన్ చేశారు. కలెక్టరు తనజీప్ కారులో గాయపడిన బస్సుకండక్టరును తీసుకు వస్తూండగా దారిలో కొత్తపలసలో కండక్టరు మరణించాడు. కలెక్టరు పంపించిన వార్త అందగానే జిల్లా అగ్నిప్రమాద నివారణ దళాధికారి పి. సి హెచ్. ఎస్. రాజాగారు ప్రమాదం జరిగిన ప్రాంతానికి పల్మిక్షకగాత్రులను విశాఖపట్టణం తీసుకు వచ్చి కింగ్ జార్జి ఆస్పత్రిలో చేర్పించారు.

బస్సు రైలుకట్టమీదనే పడివున్నందువల కలకత్తా మెయిలు, ఇతర పాసెంజరు బండ్లకు ఆటంకం కలిగింది. యంత్ర సహాయంతో (శ్రేన్) ఆ బస్సును కట్టమీదనుంచి తొలగించేలోగా రైళ్లు బయలుదేరడానికి రెండు గంటలు ఆలస్యమయింది. (స్వ. వి.)

అగర్వాలా వివరణా

(1 వ పేజీ తరువాయి)

వర్కింగ్ కమిటీవారు స్పష్టంచేశారు. ఈ సప్పందాలను భారత ప్రభుత్వం గౌరవిస్తుంది. ఒక పరిష్కారానికి ప్రజల సౌకర్యి అంటగట్టడం ప్రభుత్వానికియిష్టంలేదు. చెదరింపులు, విరసవ పత్రాలు, దౌర్జన్యము అల్లర్లలాంటి పనికిరావు. ఇట్టి పనులు చేసేవారు తమకు అత్యంత ప్రియమైన ఉద్యమానికి తీరని అపకారం చేసినవారవుతారు. పరిష్కారం నిర్ణయ సంఘాల తీర్పులను అంగీకరించడానికి అనువైనవాతావరణం సృష్టించాలి పరిష్కారం నిర్ణయసంఘాలు నిర్ణయం చేసిన తరువాత ఉద్రేకపూరితమైన ఆందోళనలు పాగిస్తే యిట్టి సమస్యల పరిష్కారానికి అంతేవుండదు.

ప్రస్తుత 'సి' తరగతి రాష్ట్రాలను ప్రక్కనపెట్టిన 'ఎ', 'బి' తరగతి రాష్ట్రాల్లో కలిపివేసే విషయంగూడా ఈ సమస్యను విచారిస్తుంది. 'సి' తరగతి రాష్ట్రాలు ఒకానొక సమయమున అవసరమైనవి. ఇవి బహు చిన్నరాష్ట్రాలు. ఖర్చుకు తగ్గ ఆదాయం లేదు. ఇట్టి రాష్ట్రాలను ప్రక్కరాష్ట్రాల్లో కలిపివేయాల్సిన సమయం వచ్చింది. కనుక సమస్యను వారు దేశమంతటికీ ఒక కొత్త పటము తయారుచేస్తారు.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణవల్ల ప్రాంతీయభావాల్లో పరిపాలన భాగింపడము, మాతృభాషద్వారా విద్యాబోధనము సుకరమవుతుంది. అయినప్పటికీ రాష్ట్రవిభజన ఒక లక్ష్యానికి సాధనమాత్రమేగాని, అత్యంతకాలపరిమితి యాయన్ని సమకూరచి పోకూడదు. దారిద్ర్యమును, నిరుద్యోగమును రూపుమాపి, దేశంలో ఆర్థిక విప్లవం తీసుకొని రావడమే మనమందరమూ భారతీయులమే కాకుండా కలిగివుండాలి. దేశమంతటికీ క్షేమాన్ని విచారించాలి. జాతీయైక్యంవల్ల దేశభద్రతకేకాక సాంఘికంగాను, ఆర్థికంగాను అభివృద్ధి కొనసాగుతుంది."

కర్ణాటక కాంగ్రెసుకమిటీ కార్యాలయంలో కాంగ్రెసు కార్యకర్తలతోను, ధార్వాడజిల్లాకాంగ్రెసు సేవకులతోను శ్రీఅగర్వాల్ యిష్టాగోష్ఠిగా చర్చలు జరిపి విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

'పాత ఒప్పందంతో శాసనసభ్యుల కళ్లుచేతులూ బంధించడంపాడికాదు'

—సుబ్బరాతరాజుగారి హెచ్చరిక

మద్రాసు, మే 31 "ఆంధ్ర రాజధాని నిర్ణయ సమస్య అత్యంత మనఃక్షోభానికి దారితీసే వివాదాస్పదలో పడడం మన దురదృష్టం. కర్నూలులో ఆంధ్ర రాజధాని పెట్టడానికి శాసనకులు నిర్ణయించారు అని వ్యాపించిన వదంతి ఆంధ్రులనందరిని ఆగ్రహావేశములను జేయగలదు," అని ఆంధ్రరాష్ట్ర రాజధాని నిర్ణయసమస్యపై ప్రజాసోషలిస్టుపార్టీ శాసనసభ్యుడు శ్రీ భూపతిరాజు సుబ్బరాతరాజుగారు నేడు ఒక ప్రకటన ద్వారా హెచ్చరిక జేస్తున్నారు.

పరిగా విభిన్నమైన పరిస్థితులలో 15 యేళ్లక్రితం చేసుకొనబడిన ఒప్పందం నేడు ఆంధ్రరాష్ట్ర సభ్యుల కాళ్లు చేతులను బంధింపజేయలేదు. ప్రాంతీయాభిమానాలకు అతీతంగా నిష్పాక్షిక వాతావరణంలో యావదాంధ్ర శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని రాజధానిని నిర్ణయించే భారం మహత్తరమైన శాసనసభ సభ్యులపై వున్నదని చెప్పక తప్పదు. విజయవాడ పరిసరాలలో తమ యేర్పాట్లుచేసే బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఏదో చాకచక్యంగా కొన్ని యెత్తులు వేసి కర్నూలును రాజధానిగ కట్టుకు పోవాలనేది కాంగ్రెసునాయకుల యత్నమని ఇక్కడ ఉగ్గుపెట్టి చేయాలి. ఈ ఉద్యమాన్ని తీవ్రంగా ప్రతిఘటించాలి. పంజేరెడ్డిగారు ప్రకాశంగారిని తప్పదారిని పట్టించుటకు యత్నిస్తున్నారని చెప్పడానికి చాల చింతిస్తున్నాను. పశ్చాదుజిల్లా లలో ప్రకాశంగారి ప్రతిష్ఠను గంగపాలు జేసి వారికంటే పరపతిని పోగొట్టుటకే ఈఎత్తు తొడ్పడగలదు. భవిష్యత్తులో దేర్పడబోయే పరిపాలనా ఏర్పాట్లను దృష్టిలోనుంచుకొని ఈ నిర్ణయాలు చేయబడుతున్నాయని నేను భయపడుతున్నాను. యిట్టియెత్తులన్నిటికీ యెదిర్పాలి. ఈసందర్భంలో ప్రకాశంగారి నాయకత్వానికి ప్రజలు యెదురుచూస్తున్నారు, నాయకులు ఈ సమస్యను పునర్విచారణ చేసి ప్రధానంగా విజయవాడయొక్క గుణదోషాలను గురించి దానిని రాజధానిగా నిర్ణయించాలి. పంజేరెడ్డిగారు దీనికొక ప్రతిష్ఠాత్మక ప్రశ్నగా తయారు చేయడం చాల శోచనీయం. యిందులో పార్టీ ప్రతిష్ఠకు సంబంధించే రాజకీయ అర్థికలాభాదేమీ లేదు. అందువల్ల ఈ విషయంలో పార్టీ కొరడానుచూపి బెదరించుట సమంజసం కాదు. పక్షుల అంతరాత్మ చెప్పినట్లు ఓటు చేయుటకు స్వేచ్ఛయివ్వడానికి ఆయన ప్రదర్శించే జంకే వారి ప్రతిపాదన యొక్క పొట్టతనం విదితమవుతుంది. పంతులుగారు ఈ

ఈ ఏడాదికి సరిపోగ ఇంకా ధాన్యం మిగులు

భారతప్రభుత్వం వద్దవున్న నిల్వ

నైనిటాల్, మే 30: ఈ సంవత్సరమంతా సరిపోయి, ఇంకా మిగిలేటంత ధాన్యం భారత ప్రభుత్వంవారి వద్ద వున్నదని కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖా మంత్రి రఫీఅహమ్మద్ కిద్వాయి నేడు యిక్కడ ప్రకటించారు

"ప్రస్తుత ప్రభుత్వ నిల్వలో 89 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వున్నాయి. ఇందులో ఈ సంవత్సరం దిగుమతి చేసుకున్న 31 లక్షల టన్నులు గత సంవత్సరం నిల్వ 18 లక్షల టన్నులు.

1950-51 లో భారత ప్రభుత్వం 48 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి చేసుకున్నది. ఇందులో 35 లక్షల టన్నులు వినియోగమైనవి. 13 లక్షల టన్నులు మిగిలినవి.

1952-53 లో 39 లక్షల టన్నులు దిగుమతి అయినవి. 34 లక్షల టన్నులు వినియోగమైనవి.

39 లక్షల టన్నుల ప్రభుత్వ నిల్వలు గాక సర్తుపబద్ధంగూడా ధాన్యం వున్నది. దీన్నిగూడా కలుపుకుంటే గత మూడు సంవత్సర అవసరాలుపోను సంవత్సరాంతమున నిల్వవుండే ధాన్యం దాదాపు 34 లక్షల టన్నులు అని కిద్వాయిగారు తెలిపారు.

ఫాస్టర్ డల్లెస్ చర్చల వివరాలు

నజీబ్ నెహ్రూకు అందజేసిన సూచన

కైరో, మే 30: అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డల్లెస్ తాను జరిపిన చర్చల వివరాలను క్రమపూర్వకంగా తమజత్ ప్రధాని భారత ప్రధాని నెహ్రూకు అందజేసినట్లు నేడు ఇక్కడివల్ల తెలియజేయబడింది.

జనరల్ నజీబ్ అమెరికా విదేశాంగమంత్రితో జాయింట్ కౌంసిల్ వ్యవహారాలను గూర్చిన్నీ, మధ్యప్రాచ్య రక్షణ అమరు గురించిన్నీ చర్చలు జరిపివున్నారు.

ఇక లూ విషయం కొరకు సోవియట్ ప్రభుత్వాలవద్దకు వచ్చినప్పుడు తాని సంప్రదింపులకై సదా అధారంగా వ్యవహరించ గలదని ప్రధాని నెహ్రూ చెప్పినట్లుగూడా తెలుస్తున్నది.

కొరియా యుద్ధవిరమణ సమస్యపై వివాదాలు

తటస్థదేశంగా భారతదేశం నిర్వహించే పనిచిక్కుతో కూడివుండే సూచన

న్యూయార్క్, మే 30: కొరియా యుద్ధవిరమణ సంప్రదింపుల ప్రస్తుత పరిస్థితిలో అమెరికా ఇటుమిత్రుల, అటు శత్రుల విమర్శలకు గురి అవుతున్నదనీ, వీటిమూలంగా ఇండియా తటస్థదేశాల సంఘానికి అధ్యక్షత వహించడంలో భారాలుచిక్కులు పడవచ్చునని తెలుస్తున్నది.

స్వదేశానికివెళ్ల నిరాకరించే ఖైదీల భవిష్యత్తును సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించాలన్న ప్రతిపాదనను కమ్యూనిస్టులు నిరాకరిస్తున్నారట. ఇది ఇట్లాఉండగా మిత్రప్రతిపాదనలను ప్రతిఘటిస్తున్న దక్షిణకొరియా యుద్ధఖైదీల కాపలాకు ఇండియా బలాల్ని కానివ్వకుండా ప్రతిఘటించటానికి నిశ్చయించినట్లు దక్షిణకొరియా ప్రధాని చేసిన ప్రకటనలు, పాన్‌ముంజాన్‌లో దక్షిణకొరియన్ ప్రతినిధి మేజర్ జనరల్ బోయి కిడుక్ సిన్ జనరల్ హారిజన్‌కు వ్రాసిన లేఖలు తెలుపుతున్నాయి.

దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ తేడోక ప్రకటనచేస్తూ కొరియాలో శాంతిపాలన అనేది శేషంలం తమకు సంబంధించిందనీ, దానిమీద అంతర్జాతీయ నిర్ణయాలు చెల్లవనీ స్పష్టపరిచారు.

కొరియా తూర్పు, మధ్యరంగాల్లో రక్షణ బలాలను చైనా బలాలు ఆక్రమించినట్లు న్యూ చైనా వార్తా సంస్థ తెలుపుతున్నది.

ద. కొరియాను అమెరికా హెచ్చరించలేదు

వాషింగ్టన్, మే 29: మిత్రప్రతిపాదనలను ప్రతిఘటిస్తే దక్షిణ కొరియాకు తాను చేసే సహాయం విరమించివేయ బలవంతపడుతుందని అమెరికా దక్షిణ కొరియాను హెచ్చరించినట్లు తోకడ ప్రకటించబడ్డ వార్తలను అమెరికా విదేశాంగ శాఖ నేడు ఖండించింది.

తమవాదానికి దక్షిణ కొరియా అంగీకరించేట్లు చేయటానికి ఏమిచర్యలు తీసుకుంటున్నది వివరించడానికి విదేశాంగ శాఖాధ్యక్షులు నిరాకరించారు

ప్రెసిడెంట్ బ్రాన్ హోవర్ ఈనెల (30 వ తేదీ) ఉదయం అత్యవసరంగా సైనిక, రాజకీయ, రక్షణ శాఖోద్యోగులను కలుసుకుని కొరియా సమస్యపై, సంప్రదించారు. వివరాలు తెలియలేదు.

కొరియా చర్చలు 4 వ తేదీకివాయిదా

పీపుల్, మే 31: కేపు పాన్‌ముంజాన్‌లో ప్రారంభం కావలసివున్న కొరియాయుద్ధ విరమణ సంప్రదింపులను గురువారంనాటికి-4 వ తేదీ-వాయిదా వేయవలసిందని కమ్యూనిస్టు ప్రతినిధులు నేడు కోరారు.

విశాఖహార్బరులో బియ్యం దొంగతనం

ఐదుగురిఅరెస్టు; లారీస్వాధీనం

విశాఖపట్టణం, మే 31: తూర్పుకు నుంచి కొచ్చినకొద్ది రవాణాకాగున్న బియ్యంలో 30 బస్తాలబియ్యం దొంగిలించారనే నేరంపై హార్బరుపోలీసులు పప్పయిడేపార్టు మెంటుకు చెందిన ముగ్గురు గుమస్తాలను, ఆహారధాన్యాల రవాణా కంట్రాక్టర్ల ఫరం కాలాపు గిడ్డంగి బాధ్యతగల్గిన, అరెస్టు చేశారు. 80 బియ్యంబస్తాలు నిండివున్న ఒకలారీని కాళ్ళవలసగ్రామంలో పోలీసులు స్వాధీనపరచుకొన్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

శాసనసభ్యుల విజ్ఞతకు విజ్ఞప్తి

మొన్నటివిన్నకలుసేర్పినగుణపాఠాన్ని మహాశయులు గుర్తుంచుకుంటారా?

కర్నూలు ఆంధ్రరాష్ట్రరాజధాని ఎక్కడ నెలకొల్పవలెనే విషయం గురించి వివిధ పక్షాలవారు తర్జన భర్జనలు జరుపుతున్నారు. ఈ విషయం గురించి వీరు చేయనున్న నిర్ణయానికై ముక్కోటి ఆంధ్రులు ఎదురుచూస్తున్నారు. రాజధానీ నిర్ణయ సమస్యను తేలుసుదేశంలోని ప్రజలు తమ జీవనమరణ సమస్యగా భావించుతున్నారు. ఎందుచేత?

ఆంధ్రరాష్ట్రంవల్ల తమ సంస్కృతి బాగుపడగలదని ఆంధ్రులు చిరకాలం నుంచీ వాంఛించారు. ప్రత్యేక రాష్ట్రసిద్ధితో తమదైనందిన ఆర్థిక సమస్యలు కొంతకు కొంతగానైనా పరిష్కారం కాగలవని ఆంధ్రలోని సామాన్య ప్రజల ఇంతకాలంగా ఆశించారు. సాంఘిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేకరాష్ట్రం వుంటే ఇతోధికంగా కృషి చేయవచ్చని ఆంధ్రులు ఆశించారు అందుకే ప్రత్యేకరాష్ట్రం కావాలన్నారు. అంతేగాని మరికొంతమంది రాజకీయ నేతలకు మంత్రి పదవులో మరేపదవులో లభించే విషయంతో ఆంధ్రలోని సామాన్యులకు సంబంధం లేదు. సామాన్య ప్రజలు పోట్లిస్తేనే గాని కాంగ్రెసువారు, మరేపక్షంగాని అధికారంలోకి రాలేదు. కనుక సామాన్య ప్రజల అభిమతం దృష్టిలో పెట్టుకొని, రాజధాని సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత ఆంధ్ర శాసనసభ్యులదేనని ఆంధ్రులు ఎదురుచూస్తున్నారు. సామాన్య ప్రజలకు తెలుసు! అనే దృక్పథానికి ఆంధ్ర శాసన సభ్యులు ముఖ్యంగా కాంగ్రెసు శాసన సభ్యులు స్వస్తిచెప్పవలిసింది. ఉప్పతిల్లగల పరిణామాల నిష్పక్షపాతంగా పరిశీలించేసరికి సామాన్యప్రజల అభిమతానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే రాగల పరిణామాలను స్పష్టంచేసినవి. గతానుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆ అనుభవం పరిణామగుణంగా బాధుకొనడంలో తేరాజకీయ విజ్ఞత వున్నదని ఆంధ్రశాసన సభ్యులు గమనించాలి.

మనదిపార్లమెంటరీప్రజాస్వామ్యం. అంటే ప్రతినిధులద్వారా ప్రజల పరిపాలనలన్నమాట. కాలపరిమితితో ప్రజలు తమ పరిపాలనాధికారాలను శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు దత్తం చేస్తున్నారు. కనుక ఈ నాడు ఆంధ్రశాసన సభ్యులు చేసిన నిర్ణయాలు ఆంధ్రప్రజల నిర్ణయాలని భావించబడుతవి. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని ఆంధ్రశాసన సభ్యులు వ్యవహరించాలి. పార్లమెంటరీ ప్రజాస్వామికంలో ప్రజలకు ప్రతినిధులకు మధ్యపార్టీ అనే దొడ్డ వున్నది. పార్టీని కాదన్నా ప్రజలబలం వుంటే ఎన్నికలలో గెలుపు వచ్చునని ఇటీవల కొన్ని ప్రాంతాలలో జరిగిన కొన్ని ఉపఎన్నికలు, ఎన్నికలు రుజువు చేసినవి. అవతరించనున్న ఆంధ్రరాష్ట్రంలోపాటు మన శాసన సభ్యులు ఎన్నికలు చేర్చిన ఈ పాఠం మాదా గమనించడం అవసరం.

శ్రీబాగ్ ఒడంబడిక

ఇంతకూ ఆంధ్రకాంగ్రెసు శాసన సభా నాయకుడు సంజీవ రెడ్డిగారు చెప్పేదేమిటి? శ్రీబాగ్ ఒడంబడికను మన్నించాలని. శ్రీబాగ్ ఒడంబడికను మన్నించనట్లయితే ఉత్తరజిల్లాలవారు వెనకటి ఇంతవరకు అవలేదు. అవలసిన అవసరం ప్రస్తుతం లేదు శాసనసభ్యులు తెలియరూ ధైర్యంగా శ్రీబాగ్ ఒడంబడిక ఒక చిత్తు కాగితమే గుమాస్తా అనే లక్షణం కనిపించటంలేదు. అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులు గత మూడు నాలుగు నెలల నుంచి శ్రీబాగ్ ఒడంబడికను మన్నించాలి అని అవకాశం దొరికినప్పుడల్లా ప్రచారం చేయడంలోని అంతర్యం ఏమిటి? అసలు శ్రీబాగ్ ఒడంబడిక అక్కరమేమిటి? రాయలసీమ జిల్లాలో ఆర్థిక వ్యవహారాయాది విషయాలలో మిగతా ఆంధ్రప్రాంతంలోని కొన్ని భాగాలకంటె కొంతెం వెనుకబడి వున్నవి, కనుక రాయలసీమ జిల్లాలలోని ప్రజల అభివృద్ధి చెందడానికి కావలసిన పరుపాయాల చేర్పరచటం శ్రీబాగ్ ఒడంబడికయొక్క ప్రథమ ధ్యేయం. అయితే రాయలసీమ అభివృద్ధికి కావలసిన ప్రాంతీయులేమి, పరిశీలనలేమి. తితిరర కార్యక్రమాలేమి కావలసిన డబ్బు ఎక్కడినుంచి వస్తుంది. కేంద్రప్రభుత్వమే ఆ డబ్బు నిస్తుందా? ఇవ్వదనీ ఇవ్వడం సాధ్యం కాదనీ అనుభవం స్పష్టంచేస్తున్నది కనుక పర్కాలు జిల్లాలనుంచి వచ్చే ఆదాయంలో కొంత భాగంకూడా రాయలసీమ అభివృద్ధికి వినియోగించబడవలసి వున్నది. అందుకు పర్కాలు జిల్లాలలోని ప్రజల సుహృద్భావం కావాలి అంటే పర్కాలుప్రజలకు, రాయలసీమ ప్రజలకు పరుగు సుహృద్భావం అభివృద్ధిచేయడం శ్రీబాగ్ ఒడంబడికయొక్క రెండవ ఆశయం. ఆ ఒడంబడికలో అతిరథ ఏమివున్నదీ అనే విషయంకంటే రాయలసీమ, పర్కాలు జిల్లాలలోని ప్రజలకడుపు సుహృద్భావాలు ఇలా ఉభయంగా కలలు కొల్పవలసిన విషయానికి ఆంధ్ర శాసనసభ్యులలో ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి.

ఈనాడు ఆంధ్రకాంగ్రెసు శాసన సభ్యులు ఏకగ్రీవంగా చేసినట్లు చెప్పబడుతున్న తీర్మానంప్రకారం రాయలసీమలో రాజధాని నెలకొల్పితే రాయలసీమ సస్యశ్యామలం కాగలదు? రాజధానిని సాధించామన్న సంతృప్తి రాయలసీమ శాసనసభలకు- ప్రజల సంగతి అటుంచండి- కలిగినంతే మాత్రాన అ జిల్లాలలో రాకపోకల మార్గాలు, ప్రాథమికపుల ఒక్కసుభోగయని మాయాజాలంలోలాగా అవతరించనున్నదా? ఆంధ్రదేశంలో ఒకభాగంలో వున్న ప్రజల మనస్సులో లోగడ తమకు అన్యాయం జరిగిందనేభావం ఇంతవరకు వుంటూనే వస్తే ఈ నాడు రాయలసీమలో రాజధాని నెలకొల్పలనే నిర్ణయంవల్ల ఆంధ్రలో మరొక ప్రాంతంలోని ప్రజలు తమకు చాలా పెద్ద అన్యాయం జరిగిందని భావించి, శాసనసభలలో, పరిపాలనలో అడుగడుగున అవరోధాలు కలిపించే ప్రమాదం వున్నదనే విషయం నాయకులుగాని, ఆంధ్రశాసనసభ్యులుగాని విస్మరించరాదు.

శ్రీబాగ్ ఒడంబడిక మనుసరించి రాయలసీమలో రాజధాని నెలకొల్పలని నిర్ణయించడంవల్ల ఈ రెండు ప్రాంతాలలోని ప్రజల మధ్య సుహృద్భావం పెంపొందేబదులు ఎన్నటికీ అంతరించని తీవ్రవైమనస్యాలు పెర్చడగలవని ఆంధ్ర శాసనసభ్యులు గమనించాలి ఇవన్నీ యిలా వుండగా ఆంధ్ర రాజకీయరంగం ఈ నిర్ణయంవల్ల ఇంకా కలుషితమై ప్రజలలో అశాంతి చోర్పడగల ప్రమాదం ఇంకొకటి వున్నది.

విజయవాడ ఆంధ్రకు మధ్యగానున్నదని శ్రీబాగ్ ఒడంబడిక సమలుజరుపాలనేవారు కూడా అంగీకరిస్తున్నారు అయితే ఇంగ్లండు, అమెరికాలవంటి దేశాలకు మధ్య పట్టణాల దేశం మధ్యలోవున్నదా అని వారు ప్రశ్నిస్తున్నారు. అంతదాకా ఎందుకూ? భారతరాజధాని ఢిల్లీ ఇండియాకు మధ్యలో లేదు. నిజమే. కేవలం భౌగోళికరీత్యా రాజధాని విషయం నిర్ణయించవలసి వస్తే ఈ విషయం ఆలోచించదగ్గ విషయమే. అయితే ఆయా రాజధానులు నెలకొల్పబడినప్పటి పరిస్థితులేమిటి? అనాటి రాజకీయ పరిస్థితులే ఇప్పుడున్నవా?

రాజధాని ఎక్కడున్నా అధికారంలో వున్న వారిమాటలు ఎదురు లేకుండా అమోదింపబడిన రోజులవి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇంతగా అమలులోనికి రానిరోజులవి. ప్రధాన మంత్రి, లేదా రాజు ఏమిచేసినా, ఏ చట్టం అమలుజరిపినా, ప్రశ్న వేయగల పూచీపాం ప్రజలకు లేనిరోజులవి. పైనిశాధికారుల ప్రాబల్యం ఎక్కువగావుండే, దేశంలో ఏ మూలన ఏ రాజకీయ ప్రమాదం వచ్చినా క్రుంగిపోవలసిన పరిస్థితులు వచ్చేవి. ఆ ప్రాంతంలో దుమికి విప్లవకారుల నశింపచేస్తే ఎవరూ కిమ్మనని రోజులవి. ఆ రోజులకు ఇప్పటికాలానికి తేడా యేదా? అదిలావుంచినా, ఇప్పటికీ కొన్ని దేశాలలో రాజధాని దేశానికి మధ్యగా లేకపోవడంవల్ల కలుగుతున్న అవస్థలేమో కలుగుతూనే వున్నవి. కాకపోతే వాటిని ఇందులో చెప్పుకొనడం రాజకీయ విజ్ఞతకు లక్షణం కాదు. కనుక ఆ విషయం అదేలావాటు బహిర్గతం చెయ్యడం లేదు.

ముఖ్యవిషయం

పీటన్నింటికంటే ఆంధ్రరాష్ట్రావతరణ కార్యక్రమాలలో నిమగ్నులై వున్నవారు గమనించవలసిన ముఖ్యవిషయ మింకొకటికలదు. భాషాధారక సూత్రంప్రకారం ఆంధ్ర రాష్ట్రం మొదటిప్రయోగంగావేర్పడుతున్నది. ఈ ప్రయోగంవల్ల కలగనున్న ఫలితాలు మాద దేశంలో యితర భాషాధారక రాష్ట్రాల ఏర్పాటేవిషయం, ఆధారపడి ఉంటుంది. కనుక యీనాడు ఆంధ్ర శాసనసభ్యులు చేయనున్న నిర్ణయాలవల్ల కలిగేఫలితాలు ఈ భాషాధారక రాష్ట్రా సమస్య భవితవ్యం నిర్ణయించనున్నవి. ఆంధ్రరాష్ట్రం ఈ పరిస్థితులలో యేర్పడనున్నా దేశంలోనింతా మందికి ఇష్టంలేదు అనటం కూడా బయలు దేరింది. కనుక పరస్పర సుహృద్భావంతో, సమైక్య నిర్ణయాలతో ఆంధ్రరాష్ట్రం ఏర్పడకుండా ఆంధ్ర నాయకులలోను, ఆంధ్ర శాసనసభ్యులలోను పలువిభేదాలు సృష్టించడానికి కొన్ని ప్రయత్నాలు జరగడంలో ఆశ్చర్యపడవలసిన విషయ మేమీలేదు. ఇటువంటి పరిస్థితులలో శ్రీబాగ్ ఒడంబడిక సమసరించి రాజధాని మూడు కావాలని రాయలసీమ సోదరులు పట్టుబడితే, ఆ విధంగానే ఆంధ్రశాసన సభ్యులు, ఆంధ్ర నాయకులు నిర్ణయించితే, పర్కాలు ప్రజల తీవ్ర అసంతృప్తికి వారు గురిఅవుతారు. ప్రజల అసంతృప్తికి గురయిన శాసనసభ్యులు గత్యంతరంలేకపోనా ఆంధ్ర శాసనసభలో కొన్ని వివాదాలు లేవతీయవచ్చు. తత్ఫలితంగా ఉప్పతిల్లే విషాద పరిణామాలను చూపించి కేంద్రప్రభుత్వం అందుకే భాషాధారకరాష్ట్రాలు మేము పద్ధన్నామని, చెప్పే ప్రమాదమొకటి ఉన్నది కాగా, శ్రీబాగ్ ఒడంబడిక సమసరించి రాయలసీమకు రాజధానిని సంపాదిద్దామని ఇంతగా కృషి చేసిన మనవాయకులు భాషాధారక రాష్ట్రోద్యమానికే పెద్ద అపచారం చేసినవారు కాగలరు. పైగా యీ విషయంలో మరొక ముఖ్యవిషయంకూడా గమనించడం అవసరం.

సంచనరాభ్యుదయ ప్రణాళిక రాష్ట్రాలుకూడా అమలు జరుపవలసి వున్నది. ఆంధ్రరాష్ట్రం లోటుబడ్జెటుతో ఏర్పడనున్నది. డబ్బు, యంత్రాలు పుష్కలంగావున్నా ప్రజాసహకారంలేనిదే ప్రణాళికా జయప్రదంగా అమలుజరుగదని అందరూ అంగీకరిస్తారు. ఆంధ్రరాజధానిని రాయలసీమలో నెలకొల్పవలెనని నిర్ణయించడం ద్వారా ఆంధ్రులు పాలనుజిల్లాల వారి తీవ్రఅసంతృప్తికి ఆంధ్ర శాసనసభ్యులు కారణులు గాకతప్పదు. ఈ నాలుగు జిల్లాలు పొరబంధమైన జిల్లాలు, కొన్ని విషయాలలో ఇతర ప్రాంతాలకంటె అభివృద్ధి చెందినవి. ఈ జిల్లాలవారు రాయలసీమ రాజధానితో యేర్పడనున్న ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వంతో సంచనరాభ్యుదయ ప్రణాళికను అమలుజరిపే విషయంలో ధనసహాయం కాని, అంగబలసహాయంగాని చేయకపోతే తిరిగి అట్టి సర్వ భాషాధారక రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర కళంకమే కాగలదు. ప్రజలను కాదని, తమ ఇష్టం వచ్చినట్లు పాలకులు ప్రణాళిక సమలు జరిపే అవకాశం లేదు. భారత ప్రభుత్వమే ప్రణాళిక సమలు జరిపే విషయంలో ప్రజల సహకారం సమకూర్చుచ వలసిన అవసరమున్నది.

ఇంతకు యిది శాస్త్రీయ రాజధానియే గదా? రాయలసీమలో శాస్త్రీయ రాజధాని నెలకొల్పితంతమాత్రాన పర్కాలుజిల్లాలవారు ఇంత ఉద్రిక్తులు కావలసిన అవసర మేమిటి?

విశాలాంధ్ర ఇప్పట్లో ఏర్పడే అవకాశం కనిపించదు. అట్లాంటి ఒకటవ తేదీన ఏర్పడనున్న ఆంధ్ర రాజధాని ఎంతవరకు ఆ పట్టణంలో వుంటుందో ఇప్పుడు చెప్పలేము. కాగా ఏదో ఒక పట్టణంలో ప్రస్తుతం ఉన్న సౌకర్యాలతో ఆంధ్ర రాజధాని చేర్పరచుకొని అటు తరువాత శాశ్వత సౌకర్యాలు ఏర్పరచుకొనడమే ఆంధ్రప్రభుత్వం శాస్త్రీయ రాజధాని ఎక్కడో చెప్పండి అనడంలోనే ఆ ఉద్దేశం. కనుక శాస్త్రీయ రాజధాని విషయంలో జరిగే నిర్ణయంపట్ల పర్కాలు జిల్లాలవారు అసంతృప్తి చెందడంలో అసమంజస మేమీ లేదు.

ఇవన్నీ ఇలా వుండగా రాయలసీమలో ఒకమూల ఎక్కడో రాజధాని చేర్పరచుకొన్నామనుకోండి. ఆ రాజధాని నుంచి మంత్రులు ఇతర ప్రాంతాలకు పర్యటించాలి గదా? ఆ పద్ధతింద ఎంతెడబ్బు అవుతుంది. విజయవాడలో రాజధాని చేర్పరచుకొంటే మంత్రులు ఈ ఖర్చులో సంబస్సరానికి కొన్ని వేల రూపాయలు కలిసి వచ్చే అవకాశం వున్నది. విజయవాడ నూజివీడు, గుంటూరులోని ప్రస్తుతపు భవనాలు శాశ్వతాలేక రాజధానికి పనికావు. కనుక భవనాలకొరకు ఇప్పటికిప్పుడే డబ్బు వెచ్చించి తలనిప అవసరం లేదు. ఆ డబ్బుపెట్టి రాయలసీమలో అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపవచ్చు. రాయలసీమలో రాజధాని నెలకొల్పినందువల్ల కలిగే అసంతృప్తివల్ల ఆ అభివృద్ధి ప్రణాళికలు కుంటుపడితే ప్రమాదం మెక్కువ కలదని రాయలసీమ సోదరులు, ఆంధ్ర కాంగ్రెసు నాయకులు గమనించడం అవసరం.

కాంగ్రెసు ప్రభుత్వానికి ప్రమాదం

రాయలసీమలో రాజధాని ప్రభుత్వ కార్యాలయాలు నెలకొల్పకపోతే కాంగ్రెసువారు తమ ధోరణిలో తాము వుంటే, ఆంధ్రప్రాంతంలోని అర్థికాభివృద్ధి ప్రణాళికల సమలుజరిపే విషయంలో కాలవిలంబనం జరిగితే, శ్రీరాములుగారి త్యాగం, ప్రస్తుత కాంగ్రెసునాయకుల అసమంజస నిర్ణయాలను తమకు అనుకూలంగా మార్చుకొని కాంగ్రెసు వ్యతిరేకశక్తులు కాంగ్రెసు పతనానికి కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరుజిల్లాలలో ఇది వరకుకంటె ఎక్కువగా ప్రయత్నించి విజయం సాధించే అవకాశ మెక్కడో వున్నది. ఆంధ్రశాసనసభలో చేరి, ఆంధ్రరాజధాని ఆంధ్రప్రజలకు అందుబాటులో లేనందున ఆంధ్రప్రజల పరిపాలన ప్రజాభ్యుదయ దృష్టితో జరుగడంలేదు కనుక రాజధాని నిర్మాణమునుంచి తరలించాలనే ప్రతిపాదనలు చేయ బడే ప్రమాద మెక్కడో వున్నది. ఆ ప్రతిపాదనలే వెగ్గితే ఆంధ్రకాంగ్రెసు ప్రభుత్వంమీద ప్రజలకు విశ్వాసం లేదనే అవుతుంది.

కనుక ఈ విషయాలన్నీ ఆంధ్ర శాసనసభ్యులు జాగ్రత్తగా గమనించి తమ నియోజకవర్గాలలోని ప్రజలకు సమాధానం చెప్పుకోగలిగే విధంగా ఈనాడు రాజధానీసమస్య పరిష్కరించాలి.

శ్రీబాగ్ ఒడంబడికకు అనుగుణంగా జరుపడమే ముఖ్యమా, లేక ప్రజల అభ్యుదయానికి కృషి చేయడమే ముఖ్యమా శాసనసభ్యులు నిర్ణయించుకోవాలి. ఆదేశంలో విచారం కోల్పోయి, ప్రాంతీయాభిమానాలకు నిర్ణయాలు చేసి అదేశాల విస్మరించే పార్టీలే ముఖ్యమా లేక తమకు అందిగా నిలువని, తమకు నిజాయితీ చేకూర్చే ప్రజలే ముఖ్యమా ఆంధ్రశాసనసభ్యులు ఈ నాడు నిర్ణయించుకోవాలి. అర్థంలేని ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించడం అనేదానికంటే కొందరు నాయకులకు అసంతృప్తి కలిగించనూ, రాజ్యాంగ ప్రకారం సర్వాధికారాలుగల ప్రజాస్వామ్యం పాటించడంలో తప్పులేదు.

ఈనాడు ఆంధ్రకాంగ్రెసు ఆంధ్రుల అభిమతానికి వ్యతిరేకంగా వ్యవహరించినందువల్ల జాతికి కలిగే నష్టంకంటె తాము ఇంతకాలంగా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకులని చెప్పుకున్న పక్షాలవారికి కలుగనున్న విజయం ఎక్కువగా అని ఆంధ్రశాసన సభ్యులు గమనించాలి. ఈనాడున్న పాయకులు లేకపోతే తరిగి అట్టి కర్తవ్యం ప్రజల చేతులలో వున్నది. ప్రజల అభీష్టం ప్రకారం నడుచుకున్నందువల్ల ఈనాటి నాయకులకు కష్టం కలిగినా, రేపటి సత్యమే జయించి, ప్రజలే కొత్తనాయకులను పట్టం కడుతారు.

ఈ విషయాలన్నీ గమనించి శాస్త్రీయ నడుమంలో విజయవాడలో ఆంధ్రరాజధాని, అనంతపురం లో ఆంధ్ర హైకోర్టు నెలకొల్పే చరిత్ర నిర్ణయం చేయగలరని ఆంధ్రప్రజలు ఆశించుకున్నారు. వారి ఆశలు నిరాశకే అయితే రాగల పరిణామాలు ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండమని ఆంధ్రశాసనసభ్యులను, ఆంధ్రనాయకులను ప్రత్యేకంగా హెచ్చరించ వలసి అవసరం లేదనుకొంటాను.

—వి. యస్. అవధాని

కళ్యాణిపగర్‌లో కాంగ్రెస్ మహాసభ

పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, మే 30: కలకత్తాకు 30 మైళ్ళ దూరమున వున్న కళ్యాణీ పట్టణంలో భారతజాతీయ కాంగ్రెస్ మహాసభ 59 వ వార్షికోత్సవం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు అతుల్యఘోష్ నేడు యిక్కడ చెప్పారు.

కలకత్తా జనసమ్మర్దము తగ్గించడానికి గాను 14 కోట్లరూపాయలు వెచ్చించి 10 వేల ఎకరాల పట్టణాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు 3 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న అరుధవనశ్రేణుల నిర్మాణం పూర్తి కావస్తున్నది.

ఈ పట్టణంలో కాంగ్రెసు శిబిరాలను నిర్మించే స్థలమును నేడు వి. కె. కృష్ణమేనన్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ గారు అతుల్యఘోష్, పట్టణ నిర్మాణశాఖ ఉపమంత్రి తరుణ కాంతిఘోష్ గారలతో కలిసి తనిఖీచేశారు. కలకాలంతో సౌకర్యాలను కల్పించే పనిని రేపాలా తంతిశాఖవారు యిదివరకే ప్రారంభించారు.

800 ఎకరాల ఉపవనాలు, 590 ఎకరాల చెరువులు, చుట్టూ 6 వేల ఎకరాల కచ్చికబయళ్ళతో అలరారుతున్న ఈ పట్టణంలోనే కాంగ్రెసు సమావేశాలకు ఉత్తమమైనస్థలం మరొకటి వుండలేదని ఒక వి. కాం. కాంగ్రెసు ప్రతినిధి అన్నారు. దేశ విభజన వల్ల చితికిపోయిన పశ్చిమ బెంగాలు మధ్యతరగతులవారి ఆర్థిక, సైనిక పునరుద్ధరణకై ఈ పట్టణాన్ని నిర్మిస్తున్నారు పట్టణానికి వుండాల్సిన అన్ని సౌకర్యాలు యిదివరకే కల్పించేందుకు యోచిస్తున్నారు.

కలకత్తా జనసమ్మర్దము తగ్గించడానికి గాను 14 కోట్లరూపాయలు వెచ్చించి 10 వేల ఎకరాల పట్టణాన్ని నిర్మిస్తున్నారు. దాదాపు 3 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న అరుధవనశ్రేణుల నిర్మాణం పూర్తి కావస్తున్నది.

ఈ పట్టణంలో కాంగ్రెసు శిబిరాలను నిర్మించే స్థలమును నేడు వి. కె. కృష్ణమేనన్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ గారు అతుల్యఘోష్, పట్టణ నిర్మాణశాఖ ఉపమంత్రి తరుణ కాంతిఘోష్ గారలతో కలిసి తనిఖీచేశారు. కలకాలంతో సౌకర్యాలను కల్పించే పనిని రేపాలా తంతిశాఖవారు యిదివరకే ప్రారంభించారు.

800 ఎకరాల ఉపవనాలు, 590 ఎకరాల చెరువులు, చుట్టూ 6 వేల ఎకరాల కచ్చికబయళ్ళతో అలరారుతున్న ఈ పట్టణంలోనే కాంగ్రెసు సమావేశాలకు ఉత్తమమైనస్థలం మరొకటి వుండలేదని ఒక వి. కాం. కాంగ్రెసు ప్రతినిధి అన్నారు. దేశ విభజన వల్ల చితికిపోయిన పశ్చిమ బెంగాలు మధ్యతరగతులవారి ఆర్థిక, సైనిక పునరుద్ధరణకై ఈ పట్టణాన్ని నిర్మిస్తున్నారు పట్టణానికి వుండాల్సిన అన్ని సౌకర్యాలు యిదివరకే కల్పించేందుకు యోచిస్తున్నారు

కాంగ్రెస్ శిబిరాల ప్లాన్లను అధిష్ఠానవర్గంవారికి అనుమతికై పంపుతున్నారు.

మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగాలు

శ్రీనగర్, మే 30: మాజీ సైనికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించే పద్ధతులనుగూర్చి కాశ్మీరు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

ప్రధానమంత్రి బక్షీ గులాం మహమ్మద్ దర్బారులోని 400 ఖాళీలను మాజీ సైనికులకు నియమిస్తారు.

ఈజిప్టులో అరెస్టులు

శాంతిభద్రతలకు ముప్పుకలిగిస్తున్నారని అరోపణపై నజీబ్ ప్రభుత్వ చర్య

మోసాలాక్, మే 30: నిన్న ఈజిప్టు పోలీసు ప్రజా శాంతి భద్రతలకు గొప్ప ప్రమాదాన్ని కల్గించగల వ్యక్తులను దాదాపు ఒక 30 మందిని దాకా అరెస్టు చేశారు. ఈ అరెస్టు చేయబడిన వారిలో ప్రభుత్వోద్యోగులు కొంత మంది, రద్దయిపోయిన వఫద్ పార్టీ మాజీ సభ్యులు కొంత మందిన్నీ వున్నట్లు తెలుస్తున్నది.

పోలీ జనరల్ నజీబ్ ఈ పోలీసు దాడులను కూయజ్ కౌలజ ప్రాంతం పట్టణాలలో శాంతి భద్రతలను కాపాడగల కృషి తమకు, తమ ప్రభుత్వానికి వున్నదని ఋజువు చేయడానికి జరిపించారా, లేక తమకు దేశంలో విరుద్ధంగా వ్యవహరిస్తున్నవారిని నుట్టుపెట్టడానికి చేయించారా? అని పరిశీలకులు ద్వంద్వంగా ఆలోచిస్తున్నారు

పోలీసులు నిన్న ఉదయాన్నే ఇస్కాందీరియా, కూయజ్ లో, వారి వారి ఇండ్లమీద దాడి చేసి, వారిని పట్టుకొని, ఆ అనంతరంవారిని గెయిలోకు పంపించారు. ఇక ఈ దాడులు కైరోనుంచి వచ్చిన ఉత్తర్వులను అనుసరించే జరిగినట్లు పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

పోలీ సైనికులున్నారు పట్టణాలలోను, కూయజ్ కౌలజ ప్రాంతంలోని ఇతర పట్టణాలలోను గూడా

క్రీడారంగం:

ఫ్రెంచి టెన్నిస్‌లో 18 ఏళ్ల ఆస్ట్రేలియన్ కుర్రవాని గెలుపు

పారిస్, మే 30 18 సంవత్సరాల ఆస్ట్రేలియన్ కుర్రవాడు కె రోజ్‌వాల్ నేడు ఫ్రెంచి నేషనల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో సింగిల్స్‌లో విజయం సాధించాడు ఇంత చిన్నవాడు ఫ్రెంచి ఛాంపియన్ కావటం ఇదే మొదటిసారి. రోజ్‌వాల్ అమెరికన్ ప్రతినిధి టి కాక్స్‌ను రెండు సెట్ల తేడాతో ఓడించాడు. (6-3, 6-4, 1-6, 6-2)

స్త్రీల సింగిల్స్‌లో అమెరికన్ ప్రతినిధి మిస్ మారీన్ కోరలీ అమెరికన్ ప్రతినిధి అయిన మిస్ డోరిస్ హార్ట్‌ను ఓడించి (6-2, 6-4) కాలంగో దేశంలో నేషనల్ ఛాంపియన్ షిప్పును సాధించింది. మిస్ కోరలీకూడా 18 సంవత్సరాల బాలికే ఈమె ఇప్పటికి వింబుల్డన్ (బిటన్), అమెరికన్, ఆస్ట్రేలియన్, ఫ్రెంచి నేషనల్ ఛాంపియన్ షిప్పుల (స్త్రీలు)ను సాధించింది ఈనాలు ముందట్లో రోంలో జరిగిన ఇటాలియన్ ఛాంపియన్ షిప్ పోటీలో మాత్రం మిస్ హార్ట్ చేతి ఓడింపబడ్డది

ఈ తరువాత ఫ్రెంచి టెన్నిస్ డబుల్స్ ఫైనల్స్‌కు అందరూ ఆస్ట్రేలియన్ లే వచ్చారు స్త్రీల సింగిల్స్, డబుల్స్‌లు అంతా అమెరికన్ లే వచ్చారు ఆస్ట్రేలియా పురుషుల డబుల్స్‌చాంపియన్‌లలో రోజ్‌వాల్, హార్డ్‌లు, ఎం. రోజ్, సి. విల్డర్ స్పిన్‌లు రెండు సెమిఫైనల్స్‌లో గెలిచారు. స్త్రీల డబుల్స్‌లో అమెరికన్ నేషనల్ డబుల్స్ ఛాంపియన్‌లయిన మిస్ హార్ట్, మిస్ మర్లీస్ స్ట్రైయా, మిస్ కోరలీ మిస్ జాలీ లాంప్షన్ లు ఫైనల్స్‌కు వచ్చారు.

వెంగుహాదులో హాకీపోటీలు

ఈ. నేల ఇక్కడ రాజేంద్రనగర్ స్టేడియంలో భారత హాకీ ఫెడరేషన్ సహాయార్థం ఎగ్జిబిషన్ హాకీ పోటీలు జరిగినవి ఇండియన్ ఒలింపిక్ జట్టు ఇండియా జట్టును 5-గోలుల తేడాతో ఓడించింది. (5-0) అగ్రహారపు హాకీ కౌంధుడు ధ్యాన్‌చంద్ ఇండియా జట్టుకు కాయకత్వం వహించాడు. అస్వస్థుడై ఉన్నప్పటికీ, పాకింగ్‌లో అద్భుతనైపుణ్యాన్ని ప్రదర్శించి చూపరులకు ఆనందం కలిగించాడు

ఒలింపిక్ జట్టులో కాప్టెన్ బల్బీర్ సింగ్, క్లాడియస్, కెంటిల్ మంచి ఆట ఆడారు

బల్బీర్ సింగ్ గోలు చేసిన ఇంకి గోలులోనుంచి బల్లనట్టు కొంతసేపటి కాకా ఎవ్వరికీ అందుబడకుండా పోయింది కెంటిల్ 3 గోలు లూ ధ్యాన్‌సింగ్, రఘుబీర్ లాల్ లు రెండేసి గోలు లూ చేశారు.

స్త్రీల ఎగ్జిబిషను హాకీపోటీకి మొదట అనుకున్నట్లు మద్రాసుజట్టు రాలేదు. రేపు హైదరాబాదు పంజాబ్ ల మధ్య నేషనల్ హాకీ సెమిఫైనల్సు పోటీ జరుగుతుంది పాయంత్రం 5 నుంచి 6-30 వరకు 49 46 మీటర్ల మీద రేడియో వర్ణన ప్రసారం చేయబడుతుంది.

రేపు మద్రాసులో మాజీ నేషనల్ ఛాంపియన్‌లయిన బెంగాల్ జట్టుతో మద్రాసుజట్టు ఎగ్జిబిషన్ ఆట ఆడుతుంది.

ఆస్ట్రేలియా-నాటింగాం క్రికెట్

నాటింగాం, మే 30: నేడిక్కడ ప్రారంభమయిన ఆస్ట్రేలియా నాటింగం కౌంటీ రెండురోజుల క్రికెట్ పోటీలో నాటింగాంజట్టు 208కి పరుగులు చేసి అవుటయింది ఆర్ టి సింప్సన్ 65, ఇ. డూలండ్ 69, ఎన్. డబ్లియు హ్యాల్ 25 పరుగులు చేశారు ఆస్ట్రేలియా కాలర్లలో హిల్లు, జేనోర్ నేదిర్సులు చెరి రెండు వికెట్లను తీసుకున్నారు.

ఆస్ట్రేలియా ఆట మొదలు పెట్టి 2 వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసింది.

యాకు విదేశ క్రికెట్ జట్టు:

బొంబాయి, మే 29: బదంబర్‌లో జరిగే భారత క్రికెట్ పెంపు రజతోత్సవానికి ఒక ఆస్ట్రేలియా జట్టును ఇండియాకు ఆహ్వానించటానికి క్రికెట్ బోర్డు ఆలోచిస్తున్నది

మద్రాస్ ఫుట్‌బాల్

మద్రాసు, మే 30 ఇక్కడ జరుగుతున్న 6 వ ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడొక ఆశ్చర్యం జరిగింది పెంగుహాదు చిన్నమిల్స్ జట్టును గ్రాస్ హోపర్స్ జట్టు ఒక గోలు తేడాతో ఓడించి (2-1) 8 వ రౌండులో ప్రవేశించింది

అమ్మకము

ప్రింటింగు మిషీనరి

కొత్త ఆంధ్రపత్రికను, పుస్తకములు అచ్చువేయుటకు, రైనో టైప్ మిషీను పొందియుండుట అవసరము.

8pt, 10pt, 11pt, మాత్రిక్సులతో రైనో టైప్ మిషీను - ఒకటి, డబుల్ క్రౌన్ సిలిండరు మిషీను - ఒకటి విక్రయింపబడును వివరములకు, మిషీను తనిఖీ చేసికొనుటకు పోస్టు బాక్సు, నెం 4/1016, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1కు వ్రాయండి

రేడియో

మంగళవారం జూన్ 2 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8-0 ఆంగ్లమున వా. 8-15 ప్రసార సమాప్తి

సా॥ 1-0 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా. 1-50 తెలుగున వా 2-0 మద్రాసు (బి) వరకు 2-30 ప్రసార సమాప్తి 4-0 పాశ్చాత్య సంగీతము 4-30 ప్రసార సమాప్తి.

రా॥ 6-30 గుమ్మలూరి వెంకట రమణమ్మ (గాత్రం) 6-50 బి. రామచంద్రరావు (వయొలిన్) 6-10 స్థానిక ప్రకటనలు, వా తారణము 6-15 సంగీతశిక్షణ 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-0 తెలుగున వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 గీతమంజరి 7-45 పాశ్చాత్యబృందము 8-0 గుమ్మలూరి వెంకటరమణమ్మ 8-30 బి రామచంద్రరావు (వయొలిన్) 9-0 ఆంగ్లమున వా 9-15 ఎమ్. ఎస్ సుబ్బలక్ష్మి 10-15 ప్రసార సమాప్తి మద్రాసు (ఎ)

ఉ॥ 7 వ్యాగతము 7-15 తమిళమున వా॥ 7-30 కోలేటి వెంకటేశ్వర్లు 8 ఆంగ్లమున వా॥ 8-15 ప్రసారసమాప్తి

మ॥ 12-30 హెచ్ వై. వారాయణ (గాత్రం) 1 మహిళా మండలి 1-30 గీతమంజరి 1-40 హిందీలో వా॥ 1-50 గానమంజరి 2 తమిళమున వా॥ 2-45 ప్రసార సమాప్తి 4 మద్రాసు (బి) వరకు 4-30 పాశ్చాత్య సంగీతము 5 ప్రసార సమాప్తి

సా॥ 5-30 టి ఎస్. మణి (వయొలిన్) 6 ఆంగ్లమున వా॥ స్థానిక ప్రకటనలు, జాతీయవరణము, వాణిజ్య వా॥ 6-15 మణక్కాల్ ఎస్ వరదరాజయ్యర్ 7 వరకు విజయలక్ష్మి 7-15 తమిళమున వా॥ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము 9-30 మద్రాసు (బి) వరకు 10 పాశ్చాత్యసంగీతము 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి)

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 ఉదయగానము 7-30 సుదరాసు (ఎ) వరకు 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమము 12-30 సుదరాసు (ఎ) వరకు 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమాలిక 1-50 తెలుగున వా॥ 2-0 హారంగి నిలయవిద్వాంసుడు 2-10 హిందీపాఠము 2-45 ప్రసారసమాప్తి 4-0 ఎన్. భువనేశ్వరి 4-30 మద్రాసు (ఎ) వరకు 5-0 ప్రసార సమాప్తి

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరకు 6-15 పాయంసంగీతము 6-30 గ్రామస్థుల కార్యక్రమము, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 అపూర్వరాగములు పాడి ఎస్ సి. పార్థసారథి (వ) 7-45 మద్రాసు (ఎ) వరకు 9-30 బి. అత్యుత్తరామన్ 10-0 మద్రాసు (ఎ) వరకు 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాదు

ఉ॥ 7-0 తెలుగున వా॥ 7-15 టి. జి పద్మజాదేవి 8-0 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 భజాని సింగ్ భజన్ 8-45 ముస్తీరియా జాఫ్రీస్ 9-0 జైనుల్ అబాదిన్ 9-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 గీత భజన్ 12-50 మురాటీలో వా॥ తంత్రికారి 1-10 సంగీతమధ 1-30 మురళి 1-40 గీత మంజరి 1-50 తెలుగున వా॥ 2-0 ప్రసార సమాప్తి

సా॥ 5-30 మురాటీలో కార్యక్రమము 6-0 జైనుల్ అబేదిన్ 6-10 స్థానిక ప్రకటనలు 6-15 అక్కాకాకా ప్రతిమిలా 6-20 ముస్తీరియా జాఫ్రీస్ 6-35 భజాని సింగ్ భజన్ 6-45 గ్రామసీమ గీతావళి, పేదుల పట్టాభిరామశాస్త్రి రచనలు 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ, విశేషాలు, వాతావరణము 7-45 కన్నడమున వా॥ 8-0 ఉర్దూలో వా॥ 8-15 సంచికర్త ప్రకాశిక సమాజనేత 8-30 లోక్ ప్రియగానే 9-0 ఆంగ్లమున వా॥ 9-15 ఎస్. ఎస్ సుబ్బలక్ష్మి (గాత్రం) 10-15 ప్రసార సమాప్తి.

క్రామనివారణ పథకాలు

వివరిస్తే 3 కోట్ల వరకూ సహాయం

మదరాసుకు కేంద్రప్రభుత్వం ఇవ్వవచ్చునని దేశముఖ్ ప్రకటన

బొంబాయి, మే 30: "మద్రాసు ప్రభుత్వం తమ రాష్ట్రంలోని క్షామపీడిత ప్రాంతాలలో అనుకూల జరపదలచిన సహాయ కార్యక్రమాలను పూర్తి వివరాలతో సమర్పిస్తే కేంద్రం 3 కోట్ల వరకూ ధనసహాయం చేయవచ్చును" అని అర్థికమంత్రి దేశముఖ్ శనివారం ఇక్కడ విలేకరులతో చెప్పారు.

దేశముఖ్ ధ్యాన్ని కేంద్ర మంత్రి

పెదరాయపురం పంచాయతీబోర్డు అధ్యక్షులు పాలమున రంగయ్య చౌదరిగారు.

ఉండి మేజరు పంచాయతీబోర్డు అధ్యక్షుడు పెమ్మంశెట్టి అదినారాయణగారు.

పిఠాపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు జోలు ఉమామహేశ్వర రావు చౌదరిగారు.

కొలకలూరు మేజరు పంచాయతీ బోర్డు అధ్యక్షులు గద్దె వెంకట రాయుడు నాయుడుగారు.

బుక్కపట్నం శాఖా కొత్తపేట గ్రామ పంచాయతీ అధ్యక్షులు మాకల సుబ్రహ్మణ్యంశెట్టిగారు.

రామచంద్రాపురం నియోజకవర్గశాసన సభ్యులు కీ. శే. రాజా కాకర్లపూడి రాజగోపాల వరప్రసాదరావుగారు.

గ్రామ పరిశ్రమల అభివృద్ధికి బోర్డు సూచనలు

బొంబాయి, మే 30: గ్రామాల్లో సూక్ష్మ పరిశ్రమను, బియ్యం దంపుడు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి గాను యావద్భారత ఖాదీ, గ్రామ పరిశ్రమ అభివృద్ధి బోర్డు వారు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. కొన్నిరకాల సూక్ష్మగింజలు ఎద్దుగానుగలవారికి లభ్యమవడానికి గాను మిల్లులు ఉపయోగించదగిన సూక్ష్మ గింజలకు హద్దులు యేర్పరచాలని బియ్యం మరలు (మిల్లర్లు) ఉపయోగించదగిన పద్ధతుల హద్దులు యేర్పరచాలని, కొత్తమరల లైసెన్సు అనునియమించాలని నేడు యిక్కడ సమావేశమైన ఈబోర్డుసభ్యులు ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

ప్లానింగ్ కమిషను వారు తమనివేదికలో సూచించిన కార్యక్రమమును అమలులో పెట్టడానికి ఈ సంఘం వారు వివరంగా పథకాలు తయారు చేశారు

పంచవర్ష ప్రణాళికలో ఖద్దరు, ఇతర గ్రామ పరిశ్రమలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలులో పెట్టడానికే యీబోర్డును యేర్పరచడమైనదనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, తగిన చర్య తీసుకోవాలని పథకాలు అధ్యక్షుని కోరారు.

బోర్డుకార్యకలాపాలను పూర్తిగా సందర్భమును బట్టి వివిధ రాష్ట్రీయ ప్రభుత్వాలతో, ఆలోచించడానికి సంప్రదించిన బోర్డుసభ్యులు తమ సంతోషాలను వివరమైనవి వేదికల అందజేశారు.

శిక్షణ సౌకర్యాలను గురించి, పరిశోధనలను గూర్చి విచారించడానికి యేర్పరచబడిన ఉపసంఘాలవారు తమ నివేదికలను సమర్పించారు మొదటి సంఘం జీవితకాలాన్ని పూడుపెట్లు, రెండో సంఘం జీవితకాలాన్ని ఈ సంవత్సరాంతం వరకు పొడిగింప పథకాలు నిర్ణయించారు.

బొంబాయిలో ద్రవ్యసహాయం కోరుతూ పెద్దిన దరఖాస్తులను పరిష్కరించడానికి పథకాలు ఒక ఉపసంఘాన్ని యేర్పరిచారు.

ఉద్యోగులు, వారి జీతభత్యాల విషయమై పథకాలు నిర్ణయాలు చేశారు. గత సమావేశంలో అమోదించిన నిబంధనలను కొన్ని మార్పులు చేశారు.

ఖాదీ, పట్టాల పెన్సు పట్టాన్ని అనుసరించి ప్రభుత్వానికి సంప్రదించిన నిబంధనలను పథకాలు ఆమోదించారు. ఉద్యోగులకు సంబంధించిన నిబంధనలను గూర్చి చర్చ జరిగింది.

కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాల్లో పోర్డుకాక పూర్తిగున్న పద్ధతులలో కార్యక్రమాలు పూర్తయినవి కొర్డు కాక ఆశించారు. గ్రామపరిశ్రమలను అభివృద్ధిచేసే కార్యక్రమమును కమ్యూనిటీ ప్రాజెక్టు పథకాల్లో పూర్తిచేసే కార్యక్రమమును కమ్యూనిటీ ప్రాజెక్టు పథకాలు పూర్తిచేసే విధానాన్ని ప్రాంతం వారీగా పథకాలు విచారిస్తారు.

కాంజీవరం విమానాశ్రయంలో దిగినప్పుడు విలేకరులు ప్రశ్నించగా అయన ఈ అంశాన్ని తెలియజేశారు. ఈపథకానికి అయే ఖర్చులో సగాన్ని కేంద్ర భరించి మిగిలిన సగాన్ని అప్పుగా ఇస్తుందనీ, అప్పుగా ఇచ్చే మొత్తాన్ని మద్రాసు తిరిగి కేంద్రానికి చెల్లించాలనీ అయన తెలియజేశారు

అర్థికమంత్రితో పాటుగా అయన భార్య శ్రీమతి సుశీలాబాయి గారుకూడా ఉన్నారు. వీరుశనివారం ఉదయం హైదరాబాదు నగరం చేరుకుని శనివారాన్ని సందర్శిస్తారు.

మదరాసు యు. యస్. యల్. సి. పరీక్ష ఫలితాలు

మదరాసు, మే 30: మొన్న జూన్‌లో జరిగిన యస్. యస్. యల్. సి పరీక్షకు మదరాసు విశ్వవిద్యాలయ ప్రాంతపు ఫలితాలు 1 వ తేదీ సాయంకాలం విడుదలవే (3 వ తేదీన) పత్రికలలో ప్రకటించబడును.

మోటార్ భాగాలపై దిగుమతి పన్ను తగ్గింపు

భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ మే 31: మోటారు కార్లకు విడిభాగాలమీద విధిస్తున్న దిగుమతి సుంకాన్ని తగ్గిస్తూ భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది. అసలు ధరమీద నూటికి 60 వంతుల చొప్పున ప్రస్తుతం విధించబడుతూ వున్న దిగుమతి సుంకం ఇంకనుంచి 40 వంతుల మాత్రమే విధించబడుతుంది.

అయితే ఈవిడిభాగాలలో భారతీయ సంస్థలు తయారు చేయదలచిన పరుసుల ధరలు మాత్రం హెచ్చుస్థాయిలో నే ఉంచబడతాయి.

టారిఫ్ కమిషన్ ఇటీవల దేశంలో మోటారు పరిశ్రమ అభివృద్ధి మార్గాలను విచారించి, విడిభాగాలపై హెచ్చుగా విధిస్తున్న దిగుమతి సుంకంవల్ల పరిశ్రమకు లాభం కలక్కపోగా, ప్రజలు మోటారు కార్లను ఎక్కువధర పెట్టికొనవలసి వస్తున్నదికనుక, తగ్గించాలని సిఫార్సు చేసింది.

అయితే పరుసులన్నిటికీ ఒకటేరేటు సుంచిదికాదనీ, సగటురేటు మాత్రం జాతీయ ఈపాలు ధరలో 40% ఉండాలనీ ప్రభుత్వం నిశ్చయించింది. మోటారు బస్సులకొరకే విషయంలో నిర్మాణకార్యక్రమం ఉన్న సంస్థలకే ఎక్కువ అభిమానించటానికి జాతీయ ప్రభుత్వం నిశ్చయించింది. అందువల్ల విడిభాగాలను తెప్పించి జోడుపటమే ప్రధానంగా పెట్టుకుంటే, ఇకముందు గిట్టింపు కాకపోవచ్చును.

కొన్ని నిర్మాణసంస్థలు కొన్ని కొన్ని భాగాలనే తయారుచేయాలన్న నియమం విధించాలని టారిఫ్ కమిషన్ చేసిన సూచనను ప్రభుత్వం అమోదించింది. కానీ, జీపీకార్ల నిర్మాణాన్ని మటుకు మినహాయించి, ప్రస్తుతం ఉన్న కంపెనీలు, ప్రస్తుతం ఉన్న సంస్థలలో దేనికైన ఇచ్చేవిషయం ఆలోచించటానికి నిశ్చయించింది.

తూర్పు ఆఫ్రికాలో బ్రిటిష్ సర్వసేనాని

లండన్, మే 30: తూర్పు ఆఫ్రికాలో సర్ ఎర్ స్కిన్ సర్వసేనానిగా నియమించడంతో బ్రిటిష్ వారు మలయాలో పాటించిన దమన నీతిని అనుసరిస్తున్నారో, కాదో అనే విషయం తెలియవలసి వుంది. ఈ సర్వసేనాధిపతి మలయాలో పాటించిన దమన నీతిని అనుసరిస్తున్నట్లు వ్యక్తం అవుతున్నదని కాబోయే ప్రజాకాయకర్తగా జోసఫ్ మంరంబీ పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి.

ఈ ఎర్ స్కిన్ నియామకంవల్ల కాబోయే తెల్లవారి కార్యక్రమాలు సరి ఎక్కువ కావలసి వుంటుంది. ఆఫ్రికన్‌లను వదించడం ఎక్కువ కావలసి వుంటుంది. దీనితో అశాంతి పరిస్థితి మరీ అధ్వాన్నమై పోతుంది అని అయన అన్నారు.

పాత ఖైదీ అబ్దుల్లా కొత్త కైంకర్యం

కిల్లీ కొట్టు బాలాకు రూ. 2500 టోపీ

హైదరాబాదు, మే 30: ఒకానొక కిల్లీకొట్టువాడు యింటిముంచి రూ. 2500 ల దాకాపు దొంగతనం చేసిన నేరానికై అబ్దుల్లా అనే ఒక పాతఖైదీ నిన్న టిడిపం అరెస్టయినాడు.

ఇటువంటివాటిలో బాగా ఆరితేరిన అబ్దుల్లా పెంట్టకొనుట కిల్లీ కొట్టుబాలాతో స్నేహం చేసుకొన్నాడు. యీ స్నేహంలోనే ఇంతపని చేశాడు. పని ఉందిగాని, సినిమాలకు దగ్గర ఉంటాను రమ్మని అబాదు అబ్దుల్లా మిత్రుణ్ణి కోరాడు. నిజమేననుకొని అతడు అక్కడికి వెళ్లాడు. ఈ అదను లోనే అబ్దుల్లా కిల్లీ కొట్టుబాలా ఇంటికి వెళ్లి ఇంటిలో వుండిన దాదాపు రూ. 2500 కొట్టివేశాడని పోలీసులు అరోపణ చేశారు. (స్వ. వి.)

గమనిక

మే 26 వ తేదీ ఆంధ్రపత్రికలో 'బొడ్డుపాడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ అట్లూరి నాగభూషణంగారు' అని పొరపాటున ఫోటో ప్రచురించబడినది పంచాయతీ అధ్యక్షులు శ్రీ యస్ నాగేంద్రబాబు గారని ఫోటోవారిది కాదనీ గుర్తించవలెను.

మధ్యప్రాచ్యదేశాలలో భారతదేశంగడించినప్రతిష్ఠ

బాగ్దాద్, మే 30: మధ్యప్రాచ్యదేశాలలో ప్రజలు, ప్రభుత్వాలుగూడా భారతదేశం అంటేను, భారతదేశ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అంటేను ఎక్కువ ఆసక్తిని, ఉత్సాహాన్ని వహిస్తున్నట్లు ఇండియాకు పార్లమెంటు సభ్యుడు డా॥ సయ్యద్ అహ్మద్ నేడిచ్చిన వ్యక్తం చేశారు.

తూర్పు ప్రస్తుతం మధ్యప్రాచ్య రాజ్యాలలో పర్యటిస్తున్నారు.

డా॥ సయ్యద్ అహ్మద్ ఇరాక్ రాజు పట్టాభిషేకానికి భారతదేశం తరుపున బల్లిన సందర్భంలో అప్పటికి వచ్చిన సర్వమధ్యప్రాచ్య రాజకీయ నేతలతోను మాట్లాడారు. అరాజకీయ నేతలు ఆసియా భవిష్యత్తంతా ఇండియా నాయకత్వంమీద ఆధారపడి వున్నదని తాము భావిస్తున్నట్లు తమకు తెలియజేశారు. తూర్పు నాయకత్వం వహించడానికి ఇండియా ఇష్టం, అయిష్టాలతో మాకనిమిత్తంలేదు. ఇండియా నాయకత్వంవహించి ఆసియాను పరిపాలించమనే మాకు కోరాలని అని మాకూ చెప్పినట్టు చేశారు.

ఇరాక్‌లో కేమి, ఇరాన్‌లో కేమి ప్రజలు నెహ్రూను మాకూలని అయన సందేశాన్ని అయన సుఖతనిగా అని ఉద్వేగపడుతున్నారు. ఇరాక్ ప్రధాని జా॥ మొహమ్మద్ జాతో అనేకసార్లు నెహ్రూ ఇరాక్‌కు వస్తే బాగుండు అన్న భావాన్ని వ్యక్తం చేశారు. అంతేకాక ఇండియాతో అతిసన్నిహితమైన సంబంధాలను పెంచుకోవాలని మాకూడా ఇరానీలు గట్టిగా తలపు పెట్టుకొని వున్నారు అని డా॥ అహ్మద్ ఈ సందర్భంలో తెల్లడిచేశారు.

ఈ మధ్యప్రాచ్యదేశాలలో భారతదేశ అనుసరిస్తున్న అతి జాతీయ రాజ్యాంగ విధానం జనాన్ని ఎంతో ఆకర్షించింది. నెహ్రూ చెప్పే ప్రతి మాట ఈ దేశాల ప్రజల ఎంతో ఆసక్తితో వినుతున్నారు. అంతేగాక, ఇండియా, పాకిస్థాన్ తమ తగాదాలను తీర్చుకొని సన్నిహితంగా వ్యవహరించాలని, ఈ తగాదాలవల్ల తమకు గూడా నష్టం కల్గుతున్నదని, ఈ దేశాల ప్రజలు భావిస్తున్నారు అని గూడా డా॥ అహ్మద్ చెప్పారు.

డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, మే 29: మధ్యప్రాచ్య రాజ్యాలలోను, దక్షిణ ఆసియా రాజ్యాలలోను సుప్రతిష్ఠితమైన స్నేహసంబంధాలను పెంపొందించుకోవాలికి అమెరికా కొత్తపు నాయకులను చేసినట్లు నేడు అధ్యక్షుడు విదేశాంగమంత్రి డల్లెస్ ఇచ్చట వ్యక్తం చేశారు.

అయితే ఈ స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడంలో పశ్చిమ రాజ్యాలవారితో తిరాకు కాకుండా మన ఇండియన్ రాజ్యానికి చెప్పుతగుల కుండాను, అమెరికా మధ్యప్రాచ్య సమస్యల పరిష్కరించగలదన్న కొత్త ఊహలు గూడా తమకు పుట్టిపున్నట్లు ఈయన విశదం చేశారు.

విదేశాంగమంత్రి డల్లెస్, పరస్పర సహాయవ్యవస్థ అధికారి పైన్సర్‌తో సహా మధ్యప్రాచ్య దేశాల్లోను, మరి కొన్ని ఆసియా దేశాల్లోను పర్యటనను పూర్తిచేసుకొని నేడే ఇచ్చటకు చేరుకున్నారు. ఈ నేడు సమ్మె కంటే డల్లెస్ బైట్‌హౌస్‌కు పోయి అధ్యక్షుడు ఐజన్‌హోవర్‌తో ఈ తమ పర్యటనానుభవాన్ని గురించి నివేదికను సమర్పించడానికి గాను కలుసుకున్నారు.

ఈ సమావేశం అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అంగ్లో-ఈజిప్షియన్ తగాదాలు, అరబ్ ఇజ్రాయల్ తగాదాలు, ఇంకా పాకిస్థాన్ తగాదాలు, వీటితో అంతా మూడి వచ్చిన దేశాలన్నీ సతమతమవుతున్నాయని, ఈ తగాదాలవల్ల ఆ దేశాలవారికి అభివృద్ధి చెందడానికి కొనలసిన శాంతి, మనస్తిమితం వుండటం లేదని డల్లెస్ వ్యక్తంచేశారు. అంతేకాక ఈ దేశాలవారు అమెరికా సహాయాన్ని అర్థిస్తున్నారు. పూర్వం మనం పిరికి చేసిన సహాయానికి కృతజ్ఞతను చూపుతూ, ఇప్పుడు మనం వ్యాయాన్ని, ధర్మాన్ని తడిలి, జట్టి జరుపుకున్నా, స్నేహానికి తగనివాళ్లమనుకున్నా అయినా మన, అనుభవం పట్టున్న కొద్ది వారిపట్ల మన స్నేహం చల్లబడి పోతున్నదని ఆదేశాలవారు భావిస్తున్నారు అని అయన చెప్పారు.

మీ కడుపులోని అమ్లాధిక్యతను నివారించును

బి కి పి డబ్ల్యు బ్రాండ్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

అమ్లమును సమనవరచును కడుపుప్పరం తగ్గించును రేచకత వేదిగా పనిచేయును జీర్ణశక్తి తోడ్పడును

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంట్లు:

ఎస్ దేశాయిగొండర్ & కో.,

41 బందరు వీధి మదరాసు.



బీడీలలో శ్రేష్ఠమైనవి

"అపుజింక" బీడీలు

కాంపిల్బుకు ఏకైక్రేటు నేడే వ్రాయండి

కే యస్ పెరియసామిముదలియార్

ప్రొప్రయిటరు:

అపుజింక బీడీ ఫ్యాక్టరీ

5, కాళీ అమ్మన్‌గుడి వీధి, నేలూరు.

(ఉత్తర ఆర్కాట్ జిల్లా)

సెంట్రల్ రైల్వే

ముఖ్య ప్రకటన

958 జూన్ నేడి 1 నుండి దిగువ వివరించిన గజెటెడ్ ఆఫీసర్ల అధికారాలు 1వ కాలమ్ వారి కెదురుగా వివరించిన ప్రకారం మార్పు చేయబడును.

ప్రస్తుతపు హోదా	కొత్త హోదా
చీఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు	చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు
చీఫ్ ట్రాఫిక్ మేనేజరు	చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు
డివిజనల్ ట్రాఫిక్ మేనేజరు	డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు
ప్రిన్సిపల్ మెడికల్ & హెల్త్ ఆఫీసరు	చీఫ్ మెడికల్ ఆఫీసరు

Government Registered



No. 105149

MAHARAJA BEEDIES

RANIPET. (N.A.D.T.)

ప్రొద్దున్న రోజంతా

అలీ తరువాత హాయిగా

పడుకొనేటప్పుడు నుండేటందుకు..



హిమాలయా బుక్ పౌడర్‌ను వాడండి

రెండు విధములైన బుకేలు

అన్నివిధ వాతావరణములో పర్మనుకు కాపాడేటందుకు

REP. 7-X10 TL

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 1, Thambu Chetty St. Madras